## ‘మంత్రి ఎర్రబెల్లి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం’



నీర్మాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, అక్టోబర్ 28 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి అన్నారు. నీర్మాలలో పార్టీ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్ అధ్యక్షతన బూత్ కమిటీల నియామక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుందరరాంరెడ్డి హాజరై మాట్లాడుతూ మంత్రి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇంటి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, గ్రామ ఇన్‌చార్జి ఆగేషం, మండల నాయకుడు జోగు సోమనర్సయ్య, నీర్మాల నాయకులు ఇంటి సంజీవరెడ్డి, ఎడమ నర్సింహారెడ్డి, బండల రవీందర్‌రెడ్డి, కొత్త చిత్తరంజన్‌రెడ్డి, కొత్త జలేందర్‌రెడ్డి, కాడబోయిన యాదగిరి, మేడ వెంకట్, మేడ మైసయ్య, ఒడ్లకొండ సత్తయ్య, రాందయాకర్, ఎడమ సంతోష్‌రెడ్డి, ఎన్నం చంద్రమౌళి, మేడ రాంచందర్ పాల్గొన్నారు.

## ‘పల్లా ’సమక్షంలో బీఆర్‌ఎస్‌లో భారీ చేరికలు

### కండువాలు కప్పి స్వాగతించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డి



పోచన్నపేటలో పల్లా సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ యువకులు

బచ్చన్నపేట, అక్టోబర్ 28 : మండలంలోని మూడు గ్రామాల్లో చేపట్టిన జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచారానికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఏ ఊరికి వెళ్లినా డప్పుచప్పుళ్లు, బతుకమ్మ, కోలాటాలు, ఒగ్గుడోలు విన్యాసాలతో ఘన స్వాగతం పలికారు. ప్రతి ఊరూ గులాబీ వనంలా తలపించింది. మూడు గ్రామాల్లో గులాబీ పండగు కొట్టొచ్చినట్టు కన్పించింది. కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద ఎత్తున యువత పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పల్లా గులాబీ కండువాలు కప్పి ఘనస్వాగతం పలికారు. తమ్మడపల్లిలో వందమంది, చిన్నరామన్‌చర్లలో వందకు పైగా, పోచన్నపేటలో రెండువందల మంది యువత జైతెలంగాణ అంటూ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పోచన్నపేటకు చెందిన ఆరె హరి ఆధ్వర్యంలో యూత్‌క్లబ్ సభ్యులంతా కేసీఆర్ వెంటే ఉంటామని ప్రతిజ్ఞ బూనారు. వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించే నిమిత్తం కృషి చేస్తామని పల్లా హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు మేకల కవితారాజు, గుర్రాల లలిత నర్సిరెడ్డి, ఖలీల్‌ఆజాం, అరుణాఅయిలయ్య, నాయకులు సిద్ధారెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు, ఫిరోజ్, భాస్కర్, బాలకృష్ణ, కిష్టయ్య, కరుణాకర్‌రెడ్డి, కావ్యశ్రీరెడ్డి, బాపురెడ్డి, కామిడి సిద్ధారెడ్డి, మధు, బాలరాజు, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.



సాల్వాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం నాగేశ్వర్‌రావు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బచ్చన్నపేట, అక్టోబర్ 28 : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కొడవటూరు, సాల్వాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు పంట అమ్మకుండా నేరుగా కేంద్రాలకే తరలించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. 41కిలోల సంచులు నింపాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్నే కేంద్రానికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రూపా చైతన్య, వీవోఏ గంగం వాణి, రజిత, కవిత, రాధిక, ధనలక్ష్మి, బాలలక్ష్మి, సోనీ, వెంకటేశ్, మల్లేశం, భిక్షపతి, రేణుక, చంద్రయ్య, సురేశ్, శంకరయ్య, బాలవ్వ, శోభ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మకూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం రవి

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

నర్మెట, అక్టోబర్ 28 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర లభిస్తుందని ఐకేపీ ఏపీఎం మదారపు రవి తెలిపారు. మండలంలోని అమ్మాపురం, బొమ్మకూర్, హన్మంతాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఏపీఎం రవి ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సీసీలు యాదగిరి, కవిత, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం : డీసీపీ సీతారాం



ప్రశంసా పత్రం అందజేస్తున్న వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 28 : మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానమని వరంగల్ వెస్ట్‌జోన్ (జనగామ) డీసీపీ ప్రఖ్యా సీతారాం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవ వేడుకలు సబ్‌డివిజన్ రక్షక భటుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువకులు, పోలీసులు, బీఎస్ఎఫ్ సిబ్బంది 45మంది వరకు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ సీతారాం హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తమ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులు ఎప్పటికీ చిరస్మరణీయులని కొనియాడారు. అమరుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులు, బీఎస్ఎఫ్ సిబ్బందికి డీసీపీ సీతారాం ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, నర్మెట సీఐ సాయి రమణ, ఎస్సైలు అరుణ్, సృజన్, శ్వేత, తిరుపతి, ఏఎస్సై మనోహర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన దిశగా పనిచేద్దాం

దేవరుప్పుల, అక్టోబర్ 28 : సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా శ్రమిద్దామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనారు. మండలానికి చెందిన మాధాపురం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాలకుర్తిలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ఐక్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. యూత్ ఐక్యంగా కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు తెలుపాలనారు. కాగా యూత్‌కు తాను అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు.



మంత్రి ఎర్రబెల్లికి అంబేద్కర్ చిత్ర పటాన్ని అందజేస్తున్న యూత్ సభ్యులు

## నేడు పుస్తకాల ఆవిష్కరణ సభ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 28 : జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్‌లో ఆదివారం (నేడు) ఉదయం 10గంటలకు విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయుడు, సహజ కవి కొలిపాక బాలయ్య రచించిన భావ విపంచిక (మినీ కవితలు), నా జీవన ప్రస్థానం (ఆత్మకథ) పుస్తకాల ఆవిష్కరణ సభ జరుగనుంది. బాలయ్య 85వసంతాల పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా కవులు, రచయితలు, కళాకారులు, గాయకులు పలువురికి విశిష్ట సేవా పురస్కారాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమి తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిదారెడ్డి, విశిష్ట అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పీ లక్ష్మీనారాయణ, విశ్రాంత ప్రొఫెసర్లు కే రామకృష్ణ, బలరాంనాయక్, విశ్రాంత కార్యదర్శి జీ నర్సింగరావు, కవి సౌజన్య డాక్టర్ లింగంపల్లి రామచంద్రం, డాక్టర్ పెద్ది వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొననున్నారు. జిల్లాలోని సాహితీ ప్రియులు, సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## నియోజకవర్గ కుమ్మరుల యూత్ అధ్యక్షుడిగా గణేశ్



జనగామ రూరల్, అక్టోబర్ 28 : మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన ఏదునూరి గణేశ్‌ను జనగామ నియోజకవర్గ కుమ్మరుల యూత్ అధ్యక్షుడిగా నియమించారు. శనివారం గణేశ్ మాట్లాడుతూ కుమ్మరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఉషాదయాకర్‌రావు

## బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 28 : పెదమడూరులో బీఆర్‌ఎస్ నాయకులు పెదగిని వెంకటయ్య, శ్రీనివాస్ తల్లి సోమనర్సమ్మ శనివారం మృతి చెందింది. కాగా ఉషాదయాకర్‌రావు సోమనర్సమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ పరామర్శలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్‌నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు రాములు, ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, కొండయ్య, గ్రామ ఇన్‌చార్జి టీ సత్తయ్య పాల్గొన్నారు.

### హట్యాతండాలో..

పాలకుర్తి : పాలకుర్తి మండలం హట్యాతండా గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు బానోత్ దేవేందర్ తల్లి మంగి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రుతండాలో బీఆర్ఎస పార్టీ మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా వెంకన్న తాత చంద్రునాయక్ మృతి చెందగా వెంకన్నను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్ ఉన్నారు.

## నవంబర్ 7లోగా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, అక్టోబర్ 28 : జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి వినియోగించుకోవాలనుకునే వారు నవంబర్ 7లోగా నిర్ణీత నమూనాలో ఫారం-12 (డీ) ద్వారా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. ఫారం-12 (డీ) దరఖాస్తులు ఎన్నికల నోడల్ అధికారి, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి పొందొచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం ఇవ్వదని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో 80ఏళ్లుపైబడిన సీనియర్ సిటిజన్లు, 40శాతానికన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన దివ్యాంగులు, కోవిడ్ పాజిటివ్‌తో హోం క్వారంటైన్‌లో ఉన్నవారు ఎవరైనా ఉంటే వారు ఇంటి నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అవసరార్థులు సంబంధిత నమూనాలో ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు.